బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు

శ్రీనివాస్ రెడ్డికి మొక్కను అందజేసి స్వాగతం పలికిన కమిషనర్ వీరారెడ్డి

పోచారం,జనవరి27: పోచారం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా ఎస్. శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈమేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయానికి వచ్చిన శ్రీనివాస్ రెడ్డికి కమిషనర్ వీరారెడ్డి మొక్కను అందజేసి స్వాగతం పలికారు.మున్సిపాలిటీకి చెందిన పలు విషయాలను కమిషనర్ వీరారెడ్డిని అడిగి ఆయన తెలుసుకున్నారు.

శామీర్‌పేట, జనవరి 27: తూంకుంట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బి.సంధ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. కమిషనర్ వెంకటగోపాల్, మేనేజర్ శ్రవణ్‌కుమార్, డీఈఈ సునీత, సిబ్బంది షాలువాలతో సత్కరించారు.

సీఎన్ రఘు ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేసిన కమిషనర్

మేడ్చల్ రూరల్, జనవరి 27: గుండ్లపోచంపల్లి ప్రత్యేక అధికారిగా జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ సీఎన్ రఘు ప్రసాద్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

సంధ్యకు పుష్పగుచ్ఛం అందజేసి కమిషనర్ డాకూ నాయక్

జవహర్‌నగర్, జనవరి 27: జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా సోమవారం సంధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ డాకూనాయక్ ప్రత్యేక అధికారి సంధ్యకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సేవలకు..వీడ్కోలు, సన్మానం

మేడ్చల్, జనవరి 27:మేడ్చల్ మున్సిపాలిటీ పాలకవర్గ పదవీ కాలం ముగిసిన సందర్భంగా సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ చీర్ల రమేశ్‌తో పాటు కౌన్సిలర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్ హాజరు కాగా, కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

జవహర్‌నగర్, జనవరి 27: జవహర్‌నగర్ కార్పొరేషన్ పాలకవర్గం సభ్యుల పదవీకాలం ముగిసింది. ఈ మేరకు కమిషనర్ డాకూనాయక్ ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, మేనేజర్ నగేష్‌బాబు, ఆర్‌వో వెంకటేశం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్లును సత్కరిస్తున్న కమిషనర్ నాగమణి, మేనేజర్ వెంకటేశం.

పోచారం: పోచారం మున్సిపాలిటీ పాలకవర్గం పదవీ కాలం పూర్తి కావడంతో సోమవారం మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిశారు. పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే మల్లారెడ్డి అభినందించారు.

పీర్జాదిగూడ: మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవికాలం ముగియడంతో సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ త్రిశేశ్వర్‌వావు ఆధ్వర్యంలో మాజీ మేయర్ వెంకట్‌రెడ్డితో పాటు కార్పొరేటర్లను ఆయన ఘనంగా సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్‌రెడ్డి, మహేష్, మధుసూదన్‌రెడ్డి, మాధవి రఘుపతిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 27: ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షలపై సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు జరుగుతాయని, ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ ఉంటాయని, పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 150 కేంద్రాల్లో 1,26,423 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఇంటర్మీడియట్ అధికారి ఎం.కిషన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

మేడ్చల్ కలెక్టరేట్: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై 90 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, డీఆర్‌డీవో సాంబశివరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలి

ర్యాలీ నిర్వహిస్తున్న చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు

చర్లపల్లి/కాప్రా, జనవరి 27: కాప్రాసర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో వీధి దీపాలు వెలుగడం లేదని, వీధి కుక్కల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చర్లపల్లి కాలనీల సమాఖ్య ఆధ్వర్యంలో కాప్రాసర్కిల్ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేపట్టారు. క్షేత్రస్థాయిలో చెత్త తొలగింపుపై తగిన కార్యాచరణ లేదని దుయ్యబట్టారు. వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలనీ, వీధికుక్కల నియంత్రణపై , చెత్త తొలగింపుపై తగిన కార్యాచరణ చేపట్టాలని కోరుతూ డీసీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ అధ్యక్షులు పద్మారెడ్డి, సీసీఎస్ ఉపాధ్యక్షులు మురళీపంతులు, మహేందర్‌రెడ్డి, రవి, కృష్ణ, శ్రీనివాస్‌ననాయక్, నరసింహారెడ్డి, తిరుమల్‌రెడ్డి, ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను వెంటనే నెరవేర్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీకేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య.

శామీర్‌పేట, జనవరి 27 : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీకేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సం ఘం మేడ్చల్ జిల్లా సమితి సమావేశం మూడుచింతలపల్లి మండల కేశవరం గ్రామంలో సోమవారం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాలయాపన చేస్తుందన్నారు. ప్రజాపాలన లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాల్లో పారదర్శకత పాటించి అర్హులైన వారికి మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు.మహిళలకు ఇస్తానన్నా రూ.2500లు, పెంచిన పింఛన్ డబ్బులను వెంటనే బకాయిలు లేకుం డా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాములుగౌడ్, ప్రధాన కార్యదర్శులు శంకర్, స్వరూపనాయక్, జిల్లా బీకేఎంయూ ఉపాధ్యక్షులు మహాలక్ష్మి, నరేందర్‌చారి, బీకే యూ జిల్లా నాయకులు షేక్‌అజిత్, కే.జయమ్మ, జి.నర్స మ్మ, బొందయ్య, నీలిమ, కేశవరం సీపీఐ కార్యదర్శి బొమ్మలపల్లి వెంకటేశ్, శ్రీశైలం, విశాల్, పాల్గొన్నారు.

మాలలకు తలోగ్గే వర్గీకరణకు సీఎం వెనుకడుగు

పోచారం,జనవరి27: మాలలకు తలోగ్గే సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు వెనుకడుగు వేస్తున్నాడని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. సోమవారం రాత్రి పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో నియోజకవర్గ మాదిగల సన్నాహక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 7న జరిగే మాదిగల లక్ష డప్పుల కార్యక్రమానికి ప్రతి మాదిగ బిడ్డ డప్పుతో వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి మాలవర్గాల నాయకులకే ప్రాధాన్య ఇచ్చి వర్గీకరణను నిర్లక్ష్యం చేయడంతోనే ఫిబ్రవరి 7న లక్ష డప్పుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గం అన్ని ప్రాంతాల నుంచి మాదిగలు డప్పులతో తరలి వచ్చారు. నాయకులు ఏపూరి సోమన్న,తెలంగాణ గద్దర్,ఘటికేసర్, ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఏఎస్‌బీఎల్ మారథాన్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఎస్‌బీఏ స్ప్రింగ్స్ ఆధ్వర్యంలో పోచారంలో నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ' మారథాన్ ఉత్సాహంగా సాగింది. ఈ మారథాన్‌లో 800 మంది పోటీపడ్డారు. చిన్నపిల్లల నుంచి మొదలుకుని పెద్దల వరకు 5కే, 10కే మారథాన్‌లో పాల్గొన్నారు. 250 మందికి పైగా పోటీదారులు 10కే రన్‌ను విజయవంతంగా పూర్తి చేసి పతకాలతో పాటు నగదు ప్రోత్సాహకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్‌బీఎల్ సీఈవో అజితేశ్ మాట్లాడుతూ.. కమ్యూనిటీలో ఒక ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ఇలాంటి మారథాన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

కాలనీ సమస్యలపై కార్పొరేటర్‌కు వినతి

మల్లాపూర్, జనవరి 27: కాలనీలోని సమస్యలను పరిష్కరించాలంటూ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటరమణ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బి. హరీష్‌రెడ్డి కాలనీవాసులతో కలిసి సోమవారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. కాలనీలో రోడ్లు దెబ్బతిని గుంతల మయంగా మారాయని, దీంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందని నూతన రోడ్లను వేయాలని, అలాగే సెంటర్ హైమాక్స్ లైట్‌ను ఏర్పాటు చేయాలని, కాలనీలో ఉన్నటు వంటి పార్కుల అభివృద్ధితో పాటు వీధి దీపాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామినిచ్చారు.

పైపులైన్ పనులు ప్రారంభం

మేడ్చల్, జనవరి 27 : మేడ్చల్ మున్సిపాలిటీ 3వ వార్డులో బ్రాడ్ వే కాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీ రోడ్డు నెంబరు 5లో రూ.10 లక్షలతో చేపట్టిన నీటి పైపులైన్ నిర్మాణ పనులను సోమవారం చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి, వార్డు కౌన్సిలర్ జాకట దేవరాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యురాలు గీతామధుకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలి

మల్కాజిగిరి, జనవరి 27: అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో డీసీ శ్రీనివాస్ రెడ్డిని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్, శరణ్‌గిరి, ప్రేమ్‌కుమార్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

ఉప్పల్, జనవరి 27: చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు మంగళవారం ప్రారంభిస్తున్నామని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమానికి పార్టీ నేతలు, కాలనీవాసులు హాజరుకావాలని కోరారు.

కేంద్రం దివ్యాంగుల పెన్షన్‌ను పెంచాలి

మల్కాజిగిరి, జనవరి 27: కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్‌ను పెంచాలని మేడ్చల్ జిల్లా దివ్యాంగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తాన్ రమేష్ బాబు కోరారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్‌లను పెంచాలని కోరుతూ ఫిబ్రవరి 10న ఢిల్లీలో జరిగే ధర్నా పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, నాయుడు, నరసింహ, వీరప్ప, ఈశ్వరయ్య, మోసస్, శ్రీసాయి లక్ష్మి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉప్పల్, జనవరి 27 : విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ ఏఈ వి.గణేష్ తెలిపారు. 11 కేవీ లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలోని స్ట్రీట్ నెం 8లో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. అదేవిధంగా 11 కేవీ రవీంద్రనగర్ ఫీడర్ పరిధిలోని మహేశ్వరీనగర్, ఎస్ఎస్‌నగర్, జేఎస్ఎన్‌కాలనీ, రవీంద్రనగర్ పార్ట్(సెయింట్ జోసెఫ్ లేన్) ప్రాంతంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

అట్రాసిటీ కేసుల్లో జాప్యం వద్దు

మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో

నేరేడ్‌మెట్, జనవరి 27: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తిచేసి, నిర్ణీత గడువులోపు చార్జీషీట్ దాఖ లు చేయాలని ఆర్డీవో శ్యాంప్రసాద్ సూచించారు. నేరేడ్‌మెట్‌లోని ఆర్డీవో కార్యాలయ సముదాయంలో సోమవారం ఆర్డీవో అధ్యక్షతన ఎస్సీ,ఎస్టీ, అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా అట్రాసిటీ కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్షించారు.గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులు మల్కాజిగిరి నియోజవర్గ పరిధిలోని షెడ్యూల్డ్ కులాల వారికి జరిగిన అన్యాయాలను ప్రశ్నిస్తూ చేపట్టిన కేసుల పురోగతిలో జాప్యం జరుగుతుందని ఆర్డీవోకు తెలిపారు. అందుకు ఆర్డీవో మా ట్లాడుతూ కేసుల దర్యాప్తులను వేగవంతం చేసి సత్వర న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటేశ్,అశోక్,రాములు, కుల సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, అంజయ్య, కరంచంద్, జగదీష్ గౌడ్, గంగాధరి కృష్ణ, గణేష్, శ్రీనివాస్, జనార్దన్, బాలకృష్ణ, పరమేష్, శోభ న్, శరణ్‌గిరి, నరేష్, నరసింహ, నర్సింగ్ రావు, రమేష్,సతీష్, దేవేందర్, అజిత్‌సాయి,పద్మిని, మల్లేష్ పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

చర్లపల్లి, జనవరి 27 : ఉప్పల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని బీఎన్‌రెడ్డినగర్, వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో కాలనీవాసులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు పర్యటించి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకొని వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో రూ.38లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు

పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు

ఘట్‌కేసర్, జనవరి 27: ఘట్‌కేసర్ మున్సిపల్ పాలకవర్గ పదవికాలం పూర్తి కావడంతో సోమవారం ఘట్‌కేసర్ పట్టణంలోని నారాయణ గార్డెన్‌లో జరిగిన ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలలో చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులను శాలువాలు, పూల మాలతో ఎంపీ ఈటెల రాజేందర్ ఘనంగా సన్మానించి వారు అందించిన సేవలను కొనియాడారు.

మాజీ సైనికుల సంక్షేమానికి కృషి:ఎమ్మెల్యే

మాజీ సైనిక్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్చరల్ ప్రోగ్రామ్ స్టేజీని ప్రారంభిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్‌రెడ్డి

కాప్రా, జనవరి 27: మాజీ సైనికుల సంక్షేమానికి కృషి చేస్తానని, వారి సమస్యలు తీర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

సోమవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ జమ్మిగడ్డ జైజవాన్‌కాలనీ మాజీ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్చరల్ ప్రోగ్రామ్ స్టేజీ ప్రారంభోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. స్థానికంగా నివాసం ఉన్న మాజీ సైనికులను ఎమ్మెల్యే అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు తిరుమలయ్య, వెంకటేశ్వర్లు, ఎంఏ కరీం, జీఎస్ఎన్ రావు, రాజు, సాహెబ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సైనికులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

వ్యవస్థాపక సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

మేడ్చల్, జనవరి 27: విద్యార్థులు వ్యవస్థాపక సామర్థ్యాలను పెంపొందించుకొని, భవిష్యత్‌తో గొప్ప వ్యాపార వేత్తలుగా ఎదగాలని మల్లారెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్ శాలినీ రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఈ-సమ్మిట్ ప్రిన్సిపాల్ మాధవీలత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హాజరయ్యారు. వ్యాపారవేత్తల అనుభవాలను వివరించేందుకు ఈ- సమ్మిట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయన్నారు. ఈ సమ్మిట్‌లో 35 మంది పారిశ్రామివేత్తలు పాల్గొన్నారు.

వీఎల్ ఎస్ఐపై పట్టు సాధిస్తే బంగారు భవిష్యత్

మేడ్చల్, జనవరి 27: వీఎల్ఎస్ఐ సాంకేతికత పరిజ్ఞానంపై పట్టు సాధిస్తే బంగారు భవిష్యత్‌ను సొంతం చేసుకునే అవకాశాలు అపారం అని జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి అన్నారు. సీఎంఆర్ సెట్ ఈసీఈ, జేఎన్‌టీయూహెచ్ ఈసీఈ విభాగాల ఆధ్వర్యంలో 'డిజిటల్ సిస్టమ్ డిజైన్ యూజింగ్ కాడెన్స్ టూల్స్' అనే నాలుగు రోజుల వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారంభించారు. 55 మంది విద్యార్థులు శిక్షణ కోసం పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ సెట్ ప్రిన్సిపాల్ వీఏ నారాయణ, ఈసీఈ హెడ్ రవీంద్రబాబు,జేఎన్‌టీయూహెచ్ ఈసీ ఈ హెడ్ రజని, కో ఆర్డినేటర్లు నాగరాజు నాయక్, పాల్గొన్నారు.

యూపీఎస్‌ను వ్యతిరేకిస్తూ తహసీల్దార్‌కు వినతి

కీసర, జనవరి 27: కేంద్ర ప్రభుత్వం సీపీఎస్‌కు బదులుగా ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీం యూపీఎస్ వ్యతిరేకిస్తూ మండల పీఆర్‌టీయూఎస్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు వినపత్రాన్ని అందజేశారు. పీఆర్‌టీయేఎస్ మండల అధ్యక్షులు చీర యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఈగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విరామ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పీఎస్‌లో చేరోద్దని ప్రభుత్వం మెనిఫోస్టోలో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీంను ఓపీఎస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయుఎస్ రాష్ట్ర బాధ్యులు వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, కె. శ్రీనివాసులు, తిరుమలరెడ్డి, రాజేశ్, జిల్లా బాధ్యులు సీఎచ్ శ్రీనివాస్, వెంకటరమణరెడ్డి, పూండ్రు సుధాకర్, జ్యోత్స్న, శశిరేఖ, కొండల్, ముత్యం, స్వామి, వెంకట్రాంరెడ్డి రాంచంద్రయ్య, గోపాల్, అనిల్‌రెడ్డి, అశోక్, ఎం. శ్రీనివాస్, అవినాష్, లింగం, వంశిధర్, పి. శ్రీనివాస్, అన్వర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ ప్రత్యేక అధికారిగా ఎస్.శ్రీనివాస్‌రెడ్డి

పీర్జాదిగూడ, జనవరి27: మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ఏడీఎంఏ ఎగ్జిక్యూటీవ్